## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**వికారాబాద్,మార్చి 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్, రామంతపూర్ బ్రాంచీల్లో 2024-25 సంవత్సరానికి 1వ తరగతి ప్రవేశాల కొరకు గిరిజన బాల బాలికల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు గిరిజన అభివృద్ధి శాఖ జిల్లా అధికారి మల్లేశం తెలిపారు. లంబాడ-4, ఎరుకల, చెంచు -1, ఇతర గిరిజన తెగలు -1మొత్తం -6 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు వికారాబాద్ జిల్లాలై ఉండాలి, అభ్యర్థి తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1,50 లక్షలు, పట్టణ ప్రాంతాలలో రూ.2 లక్షలలోపు ఆదాయం ఉండాలని పేర్కొ న్నారు. ఒక కుటుంబం నుంచి ఒక విద్యార్థికి మాత్రమే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ క్రింద అవకాశం ఉంటుంది. దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యలయంలో లభిస్తాయని, దరకాస్తుల ు ఈ నెల 11వ తేదీలోగా పూరించి ఇవ్వాలని సూచించారు. అభ్యర్థి పుట్టిన తేది 01.06.2017 నుంచి 31.05.2018 మధ్యలో జన్మించి ఉండాలని, పుట్టిన తేది ధృవీకరణ పత్రం. కులం, నివాసం,ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు జతపరచాలని సూచించారు. లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడుతుందని పేర్కొన్నారు. వివరాల కోసం 8639388553, 990859848 నెంబర్లను సంప్రదించాలి.




## రేపు 88వ త్రిమూర్తి మహాశివ జయంతి

**వికారాబాద్,మార్చి 4, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో 88వ త్రీమూర్తి మహాశివ జయంతి మహోత్సవం బుధవారం నిర్వహించడం జరుగుతుందని బ్రహ్మకుమారి పరివారం వికారాబాద్ రాజయోగిని మధు అక్కయ్య సోమవారం తెలిపారు. ఈ మహోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 7 గంటలకు శ్రీవీరభద్రేశ్వర కళాబృందం బళ్లారి వారి ద్వారా నంది ధ్వజ, వీరభద్రేశ్వర కథతో పాటు మంగళ వాయిద్యాలతో ద్వాదశ జ్యోతిర్లింగాల రథయాత్ర ఉంటుందని అన్నారు. 11 గంటలకు ద్వాదశ జ్యోతిర్లింగాల ఉద్ఘాటన ఉంటుందని, ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ ముఖ్యతిథిగా హాజరవుతారని తెలిపారు. 7వ తేదీన జ్యోతిర్లింగ జలాభిషేకం, ఆత్మ భూతి, పరమాత్మ భూతి, శివపరమాత్ముని జీవన చరిత్ర, కర్మ సిద్ధాంతం,మ్యాజిక్ ఆఫ్ మెడిటేషన్ ఉంటుందన్నారు. అదే రోజు సాయంత్రం రైతుల జాగృతి ఉంటుందని, 9 తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు, మనశ్శాంతి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. 10న మున్సిపల్ పారిశుద్ధ్య సేవకులకు ఈశ్వరీయ సన్మానం ఉంటుందని ఆమె తెలిపారు.



పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

## ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు : కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త, పరిగి, మార్చి 4, ప్రభాతవార్త :** ప్రశాంత వాతావరణంలో ఇం టర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం జల్లాలో పరిగి మండలం విజ్ఞాన్ జూని యర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కేంద్రంలో సిసి కెమెరాలు వసతులు పరీక్షా నిర్వహణ తీరును ఆరా తీశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని ప్రశాంతవాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌కు అధికారులు వివరించారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా ఇన్విజిలేటరు కఠినం గా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోని విద్యార్దులు సెల్‌ఫోన్లు తీసుకురాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం 267 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 261 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 06 మంది గైర్హాజరైనట్లు సబంధిత అధికారులు కలెక్టర్‌కు తెలియజేశారు. ఎంఆర్ఓ ఆనందరావు కళాశాల ప్రిన్సిపల్ అంజయ్య చీఫ్ సూపరింటెండెంట్ మక్బూల్ డివో లక్ష్మయ్య పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న దరఖాస్తును ఈ నెల 9లోపు పరిష్కరించాలి



ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

### కలెక్టర్ అధికారులకు ఆదేశాలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త, పరిగి, మార్చి 4, ప్రభాతవార్త :**

నిర్ణీత గడువులోపు ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు ఈ నెల 9వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సినారాయణ రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఆర్ఎస్ఆర్ ప్రకారం సత్వరమే పరిష్కరించాలని అన్నారు. మండలంలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్నవి ఇప్పటి వరకు ఎన్నిపూర్తి చేశారు. రీ సర్వ్ సెటిల్మెంట్ రిజిస్టర్ ప్రకారం చెక్ చేసుకోవాలని ఆన్‌లైన్‌లో ఉండే పహని ప్రకారం చెక్ చేసి రిజెక్ట్ చేయాల్సి వస్తే కచ్చితమైన కారణాలు ఉండాలన్నారు. గడువులోపల పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ ఇన్స్పక్షన్ చేసి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఫైల్స్ రూపంలో నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. చాలజాగరూకతతో పాటు వేగవంతంగా ఈ స్పెషల్ డ్రైవ్‌నుపూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆనందరావు ధరణి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### 11న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా

**వికారాబాద్,మార్చి 04, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా ఈ నెల 11న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆర్. నరేంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ, ఇంటర్మీడియట్, ఒకేషనల్, డిగ్రీ డిప్లమా, బిటెక్, పూర్తి చేసిన అభ్యర్థులు ఈ మేళాకు హాజరు కావచ్చు అన్నారు. తోషిబా, మహేంద్ర ఖీ మహేంద్ర ,మారుతి సుజుకి, కార్తికేయ ఇండస్ట్రీ, నియాన్, టి.ఎస్.ఆర్టిసి, పెన్నార్,వోల్టా గ్రీన్, సౌత్ సెంట్రల్ రైల్వే వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు 11వ తేదీ సోమవారం ఉదయం 9.30 లకు బయోడేటా ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు, ఇతర వివరాలకు 9441430963,84999 751 15 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలని సూచించారు.

### ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన మేడ్చల్ ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి

**మేడ్చల్, మార్చి 4. ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని మేడ్చల్ ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి ప్రారంభించారు. ప్రజా పాలన





మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్



కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి సేవలో జిల్లా కలెక్టర్ గౌతమ్,ఎమ్మెల్యే మల్లారెడ్డి

# కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

**కీసర, మార్చి 4,ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీ భవానీ రామ లింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరుగనున్న సందర్భంగా సోమవారం కీసరగుట్టలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిఆలయ ప్రాంగణంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్సులు పెంచాలన్నారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు

> పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలి
> 
> క్యూలైన్లలో భక్తులకు తాగునీరు అందుబాటులో ఉంచాలి
> 
> జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలి
> 
> జాతరలో ఆర్‌టిసి బస్సులను పెంచాలి
> 
> బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్

అత్యవసర చికిత్సకై అవసరమైన వైద్య సిబ్బంది,మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారికేడ్,దర్శనం క్యూలైన్, పార్కింగ్ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందులో జాతరలో భక్తులకు అందుబాటులో అన్ని చోట్ల త్రాగునీరు అందుబాటులో ఉండాలని వాటర్ వర్క్స్ వారికి తెలిపారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబందించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారులు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ందిగా కలెక్టర్ తెలిపారు. కీసరగుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజా సామాగ్రి,ఆహర పదార్థాల నుంచి మొదులకుని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబందించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ందిగా సంబందింత శాఖ అధికారులు వ్యాపారులకు తెలపాలన్నారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపన సిబ్బందితో పాటు ఫైరింజను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కీసర ఆలయంకు సంబందించి ఏమైనా ఇబ్బందులు,సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈఓ, ఆలయ చైర్మన్‌కు తెలిపారు. మహశివరాత్రి కీసరగుట్టలో రామలింగేశ్వస్వామి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. అనంతరం రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, డిసిపి పద్మజ,మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్‌లు అభిషేక్ అగస్త్య,విజయేందర్‌రెడ్డి. ఆర్‌డిఓ ఉపేందర్‌రెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,డిఎల్‌పిఓ సంబిరెడ్డి, ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఆలయ ఈఓ నరేందర్,ఎంపిడిఓ గ్యామ,ఎంపిటిసి నారాయణశర్మ,కీసర గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి నందకిషోర్, పంచాయతీ కార్యదర్శి గంగన్న,ఆలయ కమిటీ సభ్యులు,జిల్లా అధికారులు,సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనీతా రెడ్డి

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనీతారెడ్డి
- శివరాత్రి వేడుకలపై అధికారులతో సమీక్ష సమావేశం
- పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలి

**మహేశ్వరం, మార్చి 4, ప్రభాతవార్త:** మహేశ్వరంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందకు ఏర్పాట్లను ముమ్మరం చేయాలని అధికారులను రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి ఆదేశించారు. ఈ నెల 7వ తేదీ నుండి ఐదు రోజుల పాటు జరిగే ఈ వేడుకలు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేసి భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. అందకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. సోమవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. గతంలో కంటే ఈ ఏడాది భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, పటిష్ట భందోస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని అధికారులు ఎప్పటికప్పుడు ప్రర్యావేక్షిస్తూ భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు జడ్పి నిధులనుండి రూ.5లక్షలు, మండల నిధుల నుండి రూ.2లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, పోలీసుబంధోబస్తు, వైద్యం, విద్యుత్‌శాఖల అధికారులు నిరంతరాయంగా తమ సేవలు అంధించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ పద్మశ్రీ, ఎంపిఓ రవీందర్ రెడ్డి, ఇంచార్జి ఎంపిపి సునీత, దేవాలయ కమిటీ ఛైర్మన్ అల్లెకుమార్, సిఐ వెంకటేశ్వర్లు, దేవాలయం ఈఓ మురళీకృష్ణ, డిఎం మోహన్‌రెడ్డి, డిఈ జగన్మోహన్ రెడ్డి, విద్యుత్ ఏఈ చక్రపాణీ, వివిధ గ్రామాల ఎంపిటీసిలు, తదితరులు పాల్గొన్నారు.



తీగల కృష్ణారెడ్డితో పార్లమెంట్ ఎన్నికలపై చర్చిస్తున్న ప్రభుత్వ సలహారుదారు వేం నరేందర్‌రెడ్డి

## చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలి

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి

**మహేశ్వరం,మార్చి 4 ప్రభాతవార్త :** చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డితో మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం, రానున్న ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా మహేశ్వరం మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణారెడ్డి,రంగారెడ్డి జిల్లా జడ్పి చైర్ పర్సన్ తీగల అనితారెడ్డిలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరిని సమన్వయం చేసి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్న విషయం నాయకులు, కార్యకర్తలు మర్చిపోవద్దని మహేశ్వరం నియోజకవర్గం లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం సీనియర్ నాయకులు బాలకిషన్, ఆకుల అరవింద్‌కుమార్, మల్లేష్,చప్పిడి సంతోష్‌రెడ్డి,కుంచ నాగేందర్‌గౌడ్,సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడవెల్లిలో కనుల పండుగా మల్లన్న జాతర

**మేడ్చల్, మార్చి 4. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో సోమవారం మల్లికార్జున స్వామి జాతరను కనులపండుగగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా స్వామి వారి కళ్యాణం, అగ్ని గుండాలు జరిపి, బోనాలు సమర్పించారు. ఈ ఉత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అదే విదంగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సురేందర్ ముదిరాజ్, జగన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దయానంద్ యాదవ్, రమణారెడ్డి, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



గౌడవెల్లిలో మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

# నేటి నుంచి ఎంఎంటీఎస్ రైలు సేవలు

### వర్చువల్‌గా ప్రధానమంత్రి మోదీ చేత ప్రారంభోత్సవం

**ఘట్‌కేసర్, మార్చి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్-లింగంపల్లి మధ్య మంగళవారం నుంచి ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనలో భాగంగా వర్చువల్‌గా ఎంఎంటీఎస్ రైలుకు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈమేరకు ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్-4లో రైల్వేశాఖ అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 10 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా జెండా ఊపి రైలును ప్రారంభిస్తారు. సోమవారం సికింద్రాబాద్ డిఆర్ఎం భర్తేశ్‌కుమార్ జైన్, సీనియర్ డీసీఎం బసవరాజులతో పాటు పలువురు ఇంజనీరింగ్, టెక్నికల్, భద్రతా అధికారుల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. సికింద్రాబాద్ మౌలాలి సెక్షన్‌లో ఎంఎంటీఎస్ పేజ్-2లో భాగంగా ఘట్‌కేసర్-లింగంపల్లి వయా మౌలాలి, సనత్‌నగర్ లైను పూర్తి చేసిన కొన్ని సంవత్సరాల తర్వాత రైలు అందుబాటులోకి వస్తున్నది. ఎంఎంటీఎస్ రైలులో ఆత్యాధునిక పరికరాలు, సౌకర్యాలతో ఈఎంయు 2 రాక్స్, 9 బోగీలు ఏర్పాటు చేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఇటీవలే తెలంగాణ రాష్ట్రంలో రూ.5,071 కోట్లు కేటాయించి 40 రైల్వే స్టేషన్‌లను ప్రపంచ స్థాయిలో అభివృద్ధి పరిచేందుకు, కొత్త లైన్ల ఏర్పాటు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. 2014 సంవత్సరంలో ఎంఎటీఎస్ పేజ్-2కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 2017 నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం కేంద్ర రైల్వేబడ్జెట్‌లో రూ.816 కోట్లు కేటాయించి హైదరాబాద్ చుట్టూ వంద కిలోమీటర్ల మేర ఎంఎంటీఎస్ అందుబాటులోకి తేవాలని నిర్దేశించారు. ఉందానగర్ (శంషాబాద్), రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, పటాన్‌చెరు, ఘట్‌కేసర్, బొల్లారం, మౌలాలి, మల్కాజ్‌గిరిల వరకు రెండో దశలో పనులు పూర్తి చేసి లోకల్ రైళ్లు నడపాలని పనులు చేయించారు. కాగా ఘట్‌కేసర్ వరకు లోకల్ రైలు మంజూరు అయినప్పటికి రైల్వేట్రాక్ పనులు పూర్తియినా రాష్ట్ర ప్రభుత్వ వాటీ చెల్లించకుండా జాప్యం చేయడంతో ప్రారంభానికి తీవ్ర జాప్యం జరిగింది. రూ.45 కోట్లతో ఘట్‌కేసర్ వరకు ఎంఎంటీఎస్ రైలు కోసం రెండు ట్రాక్‌లను నిర్మించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా రైలు మాత్రం ప్రారంభించలేదు. ఇక్కడ రైల్వేట్రాక్, ప్లాట్‌ఫాం, ఫుట్‌ఓవర్ వంతెనతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించారు. సికింద్రాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి చర్లపల్లిలో రూ.80 కోట్లతో శాటిలైట్ రైల్వే టెర్మినల్ ఏర్పాటు చేస్తామని గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. రెండు దశ ఎంఎంటీఎస్ ప్రారంభం కాకముందే కేంద్రం ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి రాయిగిరి వరకు 32 కిలోమీటర్లు మూడో దశను ప్రకటించి రూ.330 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు రూపొందించారు. దీని కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.220 కోట్లు, కేంద్ర రైల్వేశాఖ మరో రూ.110 కోట్లు కేటాయిం చనుంది. ఘట్‌కేసర్ నుంచి నగరానికి నిత్యం వందలాది మంది ప్రయాణికులు రైలు ప్రయాణం సాగిస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో రైల్వే ప్రయాణికులతో స్టేషన్, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుంది. విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, వివిధ పనుల మీద నగరానికి వెళ్లి వస్తుంటారు. ఎంఎంటీఎస్ రైళ్లు అందుబాటులోకి వస్తే ఇక్కడ ప్రజానికానికి ప్రయాణం సులభతరం కానుంది.



రైలు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్న రైల్వే అధికారులు, సిబ్బంది



బేస్‌మెంట్ తొలగిస్తున్న అధికారులు

## ప్రభుత్వ స్థలంలో ఆక్రమణల తొలగింపు

దుండిగల్, మార్చి 4 ప్రభాతవార్త: గండిమైసమ్మ-దుండిగల్ మండలం బహదూర్‌పల్లి పరిధి సర్వేనంబర్ 227లోని ప్రభుత్వ స్థలంలో వెలసిన ఆక్రమణలను సోమవారం గిర్దావర్ భారతి ఆధ్వర్యంలో రెవిన్యూ సిబ్బంది తొలగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే సహించేది లేదన్నారు. ఆక్రమణలకు పాల్పడినవారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

## సిఎం ఓఎస్డీకి అభినందనలు



సిఎం ఓఎస్‌డి అజిత్ రెడ్డికి అభినందనలు తెలుపుతున్న కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రతినిధులు సంకి రవీందర్, ఏబేలు తదితరులు

కంటోన్మెంట్, మార్చి 4 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డుకు రా ష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.48 కోట్ల టీపిటీ బకాయిలను చెల్లించినందుకు ఎలివేటెడ్ కారిడార్ (స్కైవే)ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినందుకు సోమవారం సిఎం ఓఎస్‌డి అజిత్ రెడ్డిని కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం ఏబేలు, ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్ బాబులు కలిసి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా కంటోన్మెంట్ బోర్డుపై పూర్తి అవగాహన కలిగి ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద మోడీకి ప్రతిపాదనలు పంపినట్లు అజిత్ రెడ్డి తెలిపారు. దీంతో సంతోషం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభ కనబర్చాలి

### క్యెప్టెన్ ఎస్.ఎన్.రెడ్డి



సాంస్కృతిక కార్యక్రమాల్లో బ్రిలియంట్ టాలెంట్ స్కూల్ విద్యార్థులు

అడ్డగుట్ట, మార్చి 4 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభకనబర్చాలని తెలంగాణ రాష్ట్ర ఎవియేషన్ అకాడమీ సిఈఓ,కార్యదర్శి క్యెప్టెన్ ఎస్.ఎన్.రెడ్డి తెలిపారు. బోయిన్‌పల్లిలోని ది బ్రిలియంట్ టాలెంట్ స్కూల్ 26వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.కె. ఆర్.సతీష్, ప్రిని స్పాల్ ఎస్.మీనాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులకు మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, రాజ్‌గోపాల్, చంద్ర మౌళి, సంధ్యా రాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బెంగాలీల సమస్యల పరిష్కారం కోసం కృషి

### చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ



చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీకి మెమొంటోను ప్రధానం చేస్తున్న దృశ్యం

చార్మినార్, మార్చి 4 ప్రభాతవార్త : పాతబస్తీలోని బెంగాలీల సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాల కృషి చేస్తానని చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్‌అలీ అన్నారు. ఘాన్సీ బజార్ డివిజన్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీని బెంగాలీలు సన్మానించి మెమొంటోను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్, ప్రతినిధులు, మందిర నస్కర్, దేబ్‌జీత్‌లు పాల్గొన్నారు.

## ఉత్సాంహంగా సాగిన 'సోప్‌బాక్స్ రేస్'

హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త: ఫిల్మ్‌నగర్‌లోని రామానాయుడు స్టూడియోలో సోమవారం నిర్వహించిన" రెడ్‌బుల్ సోప్‌బాక్స్ రేస్ " ఉత్సాహంగా సాగింది. సృజనాత్మకత, వినోదం, గ్లామర్ కలగలిన ఈరేస్‌లో కామిక్స్, గేమర్స్, ఆర్టిస్టులు సందడి చేశారు. స్పెయిన్, ఇటలీ, యుకె, యుఎస్‌ఏ, ఫ్రాన్స్, జర్మని వంటి దేశాలతో సహా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈరేస్ ఈసారి హైదరాబాద్‌లో జరిగింది. గురత్వాకర్షణ శక్తితో నడిచే సోప్‌బాక్స్ వాహనాలను రూపొందించడంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బృందాలు తమ చాతుర్యాన్ని, అభిరుచిని ప్రదర్శించాయి. ఈపోటీలకు దేశంలోని 23రాష్ట్రాలనుంచి 3300 రిజిస్ట్రేషన్లు వచ్చాయి. కాగా రెండురోజులపాటు జరిగిన ఈరేస్‌లో హైదరాబాద్‌కు చెందిన క్రాకన్ వాగన్ అనే జట్టు గెలుపొందింది. అలాగే రెండోస్థానంలో ముంబై నుంచి వచ్చిన కిత్అండ్ కిన్ నిలవగా ..హైదరాబాద్‌కీ ఫేవరేట్ బిర్యానీకి సవారీ మూడో స్థానంలో నిలిచింది. దీనికి సినీప్రముఖులు రాణాదగ్గుపాటితోపాటు భారత మాజీ చెస్ క్రీడాకారిని తానియా సచ్‌దేవ్, హాకీ క్రీడాకారుడు మన్‌ప్రీత్‌సింగ్, లాల్ రెమ్ సిమియా హాజరయ్యారు.

## గ్రేవ్ యార్డు ఏర్పాటు ముస్లీంల కోరిక

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో గ్రేవ్ యార్డును సందర్శించి అధికారులతో మాట్లాడుతున్న తలసాని

బేగంపేట మార్చి 4,ప్రభాతవార్త : బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో గ్రేవ్‌యార్డ్ ఏర్పాటు ఎన్నో సంవత్సరాల ముస్లీంల కోరిక అని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలోని గ్రేవ్‌యార్డును తలసాని సందర్శించి నూతనంగా నిర్మిస్తున్న భవనం, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రేవ్‌యార్డుకోసం సుమారు 2ఎకరాల భూమిని కేటాయించడమే కాకుండా, నిర్మాణం కోసం 2.95కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. గ్రేవ్ యార్డు స్థలంలో సుమారు 200లారీల వ్యర్థాలను తరలించి చదును చేస్తున్నట్లు చెప్పారు. పనులు మరింత వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్మక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి, డిసి సమ్మయ్య, ఈఈ సుదర్శన్, వాటర్‌వర్క్స్ జీఎం వినోద్, బీఆర్ఎస్‌నాయకులు శ్రీహరి, డివి. నరేందర్ రావు నాయి, శ్రీనివాస్, గౌడ్, ఆరీఫ్, వాహెద్ తదితరులు ఉన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబైన సంగమేశ్వరస్వామి దేవాలయం

నాంపల్లి, మార్చి 4 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ వారి ఆధ్వర్యంలో గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతిపురాతన శ్రీ సంగమేశ్వర స్వామి-శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 6 బుధవారం నుండి 9 శనివారం వరకు ఆలయ సంప్రదాయానుసారం మహా శివరాత్రి ఉత్సవాలు, పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగం జరిగేందుకు ముస్తాబైంది. ఈ ఉత్సవాల్లో నిత్యహోమంతోపాటు మహాన్యాసపూర్వక ఏకాదశ, ఏకవార, ఏకవార రుద్రాభిషేకాధి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరుపబడతాయని ఆలయ కమిటీ పేర్కొన్నారు. 6 బుధవారం సాయంత్రం 5.30గంటల నుండి గణపతిపూజ, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణం, మృత్సంగ్రహణం, అంకురారోపణ, అఖండ దీపారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం, ధ్వజపటాధివాసం తదితర కార్యక్రమాలతో ప్రారంభమై 7 గురువారం ఉదయం 8.30ల నుండి యాగశాల ప్రవేశం, సోమకుంభ స్థాపన, అగ్నిప్రతిష్ట, గణపతిహోమం, మూలమంత్ర, మూర్తిమంత్ర హోమములు, ధ్వజాధిహోమం, ధ్వజారోహణం, రాత్రి 7గంటల నుండి భేరి పూజ, తాడనం, నిత్య హోమం, పూర్ణాహుతి, బలిహరణం, నివేదన, తీర్థప్రసాద వితరణలు; 8 శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్న ఉదయం 4గంటలకు మహాన్యాసపూర్వక ఏకదశవార రుద్రాభిషేకం, 7.30 నుండి 9గంటల వరకు ఏకవార రుద్రాభిషేకములు జరుపబడతాయని వారు పేర్కొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా రుద్రాక్షలు పంపిణీ



సమావేశంలో పాల్గొన్న మహాదేవ్ మందిరం కమిటి ప్రతినిధులు అజయ్ కుమార్ అగర్వాల్ తదితరులు

చార్మినార్, మార్చి 4 ప్రభాతవార్త : చార్‌కమాన్‌లోని చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరంలో మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు రుద్రాక్షలు పంపిణీ చేయనున్నామని ఉత్సవాల కమిటి కన్వీనర్ అజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. మహా శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఏర్పాట్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరంలో ఈనెల 8వ తేదీన అత్యంత వైభవంగా మహా శివ రాత్రి ఉత్సవాలను నిర్వహించటానికి అన్నిఏర్పాట్లు చేశామని తెలిపారు. మహా శివరాత్రి మహోత్సవాలు రోజున అభిషేకాలు, పూజలు అనంతరం భక్తులకు రుద్రాక్షలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మందిరం కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదు: మంత్రి పొన్నం ప్రభాకర్

సైఫాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: ఆరోగ్యమే మహాభాగ్యమని, మంచి ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆరోగ్యాన్ని కాపాడుకుని ఎక్కువ కాలం జీవించాలని మానవ జన్మను సార్థకత చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం హిమాయత్‌నగర్‌లోని దత్తానగర్‌లో బస్తీ దవాఖానాను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బస్తీ దవాఖానాలో రోగులకు ఉచితంగా పరీక్షలు చేయడంతోపాటు ఉచితంగా మందులు పంపిణి జరుగుతుందన్నారు. రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను సంపూర్ణమైన ఆరోగ్యవంతులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిహెచ్‌ఎంసి డిప్యూటి మేయర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం నగర వ్యాప్తంగా బస్తీ దవ్వాఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మిరామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నిషియన్ల వేతనాలను పెంచాలి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ ల్యాబ్‌లలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల డిమాండ్లను పరిష్కరించాలని ల్యాడ్ టెక్నీషియన్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షులు హరినాథ్, ప్రధాన కార్యదర్శి మంచాల రవీందర్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధిబృదం రెండవ వేతన సవరణ కమిషన్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత వేతన సవరణల్లో ల్యాబ్ టెక్నీషియన్స్ క్యాడర్స్‌కు జరిగిన అన్యాయాలను పూర్తి స్థాయిలో విచారించి న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగిందన్నారు. . ఈకార్యక్రమంలో కోశాధికారి రాజేందర్, ఉపాధ్యక్షులు మహమ్మద్ సలీం, కార్యదర్శి రమేష్, బురాన్, వేణుగోపాల్, భాస్కర్, సునీత, ప్రకాశ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి



హన్మంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఉద్యోగులు

నిజాంపేట్, మార్చి 4, ప్రభాతవార్త : ఆల్విన్ మాజీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు, ప్రగతి నగర్ సీనియర్ సభ్యులు సోమవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్‌కు అధిక నీటిబిల్లు గురించి, క్యాటరింగ్ వైస్‌గా ఉన్నదాని గురించి, ఆల్విన్ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ స్థలం కొరకు ఎమ్మార్వోకి రాసిన లెటర్స్ అందజేశారు. హన్మంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హోదాలో వారి లెటర్‌హెడ్‌పై సిఫారస్ చేసి వాటర్ వర్క్స్ ఎండీని కలిసి మాట్లాడుతానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హన్మంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



భారత్ జోడో న్యాయ యాత్ర నిర్వహిస్తున్న వేణుగోపాలస్వామి

## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

### వేణుగోపాలస్వామి ధీమా

సైఫాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సికింద్రాబాద్ లోక్‌సభ సీటు ఆశావాహ అభ్యర్థి వేణుగోపాలస్వామి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోని ఆర్టీసీ క్రాస్‌రోడ్, చిక్కడపల్లి, నారాయణగూడ మీదగా బషీర్‌బాగ్ వరకు వేణుగోపాలస్వామి 'భారత్ జోడో న్యాయ యాత్ర' చేపట్టి మాట్లాడారు. ఈ యాత్రలో ఆయన వెంట వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, ప్రజలందరికి న్యాయం అనే సందేశంతోపాటు అణగారిన, దోపిడీకి గురవుతున్న వారికి న్యాయం కోసం రాహుల్‌గాంధీ యాత్ర చేపట్టారని చెప్పారు.

## కంటోన్మెంట్‌కు రూ.49 కోట్లు నిధులు విడుదల చేయడం అభినందనీయం



సిఎంచిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కంటోన్మెంట్ కాంగ్రెస్ నేతలు వెన్నెల గద్దర్, ముప్పిడి గోపాల్, అమరేందర్ రెడ్డి

కంటోన్మెంట్, మార్చి 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డుకు టీపిటీ బకాయిలను 49 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నందుకు సంతోషం వ్యక్తం చేసూ్త కంటోన్మెంట్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వెన్నెల గద్దర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి గోపాల్, మర్రి అమరేందర్ రెడ్డిలు, సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు.

## ఓబిసి మోర్చా సామాజిక సమ్మేళనం



సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు కె.వెంకటేష్,గౌరీ శంకర్ సోనీ

యాకుత్‌పుర, మార్చి 4 ప్రభాతవార్త : పాతబస్తీ దేవిబాగ్‌లో సోమవారం బిజెపి ఓబిసి మోర్చా గోల్కొండ జిల్లా కార్యదర్శి గౌరీ శంకర్ సోనీ ఆధ్వర్యంలో ఓబిసి మోర్చా సామాజిక సమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓబిసి కార్యదర్శి మోకాళ్ళ వెంకటేష్ మాట్లాడుతూ బిజెపి పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఐటి సెల్ కన్వీనర్ ప్యారసాని వెంకటేష్, మోర్చా జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, ఉపాధ్యక్షులు కరణ్ జై, బిజెపి నాయకులు ప్రకాష్ గౌడ్‌తో పాటు సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



ఓల్డ్‌బోయిన్ పల్లి డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ని కలిసిన న కార్పోరేటర్ ముద్దం



బంజారాహిల్స్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి అశురెడ్డి, మోడల్స్

## పని ఒత్తిడితో ఈనాడు కాల్ సెంటర్ మహిళా ఉద్యోగిని ఆత్మహత్య



సాయికుమారి (ఫైల్ ఫోటో)

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 4 ప్రభాతవార్త: పని ఒత్తిడి కారణంగా ఓ మహిళా ఉద్యోగి నాలుగు అంతస్తుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్‌లో నివసించే ఎర్రగుళ్ల శ్రీనివాస్‌కు సాయి కుమారితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సాయికుమారి 9 సంవత్సరాలుగా రామోజీఫిలిం సిటీలోని ఈనాడు సంస్థలో కాల్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తుంది. భర్త శ్రీనివాస్ కూడా ఫిలిం సిటీలోనే విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం సాయికుమారికి ఉదయం షిఫ్ట్ ఉండడంతో ఆరు గంటలకు ఫిలిం సిటీ బస్సులో విధులకు హాజరయ్యింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఈనాడు హెచ్‌ఆర్ కార్యాలయంనుంచి భర్త శ్రీనివాస్‌కు ఫోన్ వచ్చింది. మీ భార్య సాయికుమారి ఈనాడు బిల్డింగ్‌లోని నాలుగవ అంతస్తునుంచి కింద పడిపోయిందని తెలుపడంతో హుటాహుటిన శ్రీనివాస్ రామోజీ ఫిలిం సిటీలోని ఈనాడు బిల్డింగ్ వద్దకు వెళ్లి చూడగా తన భార్య అప్పటికే రక్తం మడుగులో పడి ఉండడం గమనించాడు. కార్యాలయంలో పని ఒత్తిడి తీవ్రంగా ఉందని తీవ్ర ఒత్తిడి గురవుతున్నానని భర్త శ్రీనివాస్‌కు చెప్పటంతో ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని ధైర్యంగా ఉండాలని చెప్పడంతో ఆదివారం శ్రీనివాస్ తన భార్య కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్లి రావడం జరిగిందని అన్నారు. భర్త శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## కూతురితో వివాహిత అదృశ్యం

యూసుఫ్‌గూడ, మార్చి 4, ప్రభాతవార్త : వివాహిత కూతురితో కలిసి అదృశ్యమైన సంఘటన బోరబండ పిఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సునీల్ నగర్‌కు చెందిన ఎం.రమేష్, శిరీష భార్యాభర్తలు, మధురిమ, వందన ఇద్దరు పిల్లలున్నారు. భార్యాభర్తలకు కొన్నేళ్ళుగా గొడవలు జరుగుతున్నాయి. పనిమీద బయటికి వెళ్ళిన భర్త తిరిగొచ్చి చూడగా ఇంట్లో భార్యతో పాటు చిన్న కూతురు వందన కనిపించలేదు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 8 నుంచి మహా శివరాత్రి వేడుకలు

యూసుఫ్‌గూడ, మార్చి 4, ప్రభాతవార్త : మోతీనగర్ శ్రీ శృంగేరి శారద శంకర మఠంలో మహా శివరాత్రి వేడుకలు ఈనెల 8వ తేది శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ధర్మాధికారి తెలిపారు. శుక్రవారం ఉదయమే శ్రీచంద్రమౌళీశ్వర స్వామి వారికి విశేష అభిషేక అర్చనలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం సాయంత్రం 5:30 నిమిషాల నుండి 7:30 నిమిషాల వరకు మహాన్యాస పూర్వక ప్రదోషకాల ఏకవార అభిషేకము, రాత్రి 8:30నిమిషాల నుండి 10గంటల వరకు శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం, రాత్రి 10:30 నిమిషాల నుండి 12:30నిమిషాల వరకు శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారికి లింగోద్భవ అభిషేకములు, ఈనెల 9వ తేది శనివారం ఉదయం 8:00గంటలకు శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారికి భస్మాలంకారము, ఉదయం 9:30నిమిషాలకు మహామృత్యుంజయ సంపుటిత రుద్రహోమం, పూర్ణాహుతి అనంతరం మహా మంగళ హారతి పూజా కార్యక్రమాలు ఘనంగా జరిపేందుకు ఇప్పటికే శంకర మఠంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్



ధర్నాచౌక్, మార్చి 4, ప్రభాతవార్త: గల్ఫ్ దేశాలలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ఐదు వందల కోట్ల బడ్జెట్‌తో గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలని బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దేవతి శ్రీనివాస్ సచ్చుడో గల్ఫ్ సంక్షేమం బోర్డు తెచ్చుడో అనే నినాదంతో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్య అతిధిగా హాజరై లక్ష్మణ్ మాట్లాడుతూ మన రాష్ట్రం నుండి అనేక మంది ఉపాధికోసం గల్ఫ్ దేశాలకు వలస పోతున్నారని, గత తొమ్మిది సంవత్సరాలలో దాదాపు రెండు వేల మంది కార్మికులు చనిపోవటంతో వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ దేశాల్లో చనిపోయిన కార్మికుల కుటుంబానికి ఐదు నుండి పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, అక్కడ చనిపోయిన కార్మికుల డెడ్‌బాడీ రెండు రోజుల్లో ఇక్కడ ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో బీఎంఎం రాష్ట్ర అధ్యక్షులు ఒలిగి ప్రభాకర్, బీఎంపీ నాయకులు ప్రొఫెసర్ ధర్మయ్య, గుర్రం పల్లి శ్యాంరాజ్, ఉప్పులేటి రాజేందర్, మేకల దాస్, కే.పి.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగాత్మకత ఉట్టిపడేలా శ్రీ గౌతమి సైన్స్‌ఫెయిర్ 2024

కుత్బుల్లాపూర్, మార్చి 4 ప్రభాతవార్త: విద్యార్థులకు విద్య, శారీరక దారుఢ్యంతో పాటు మారుతున్న శాస్త్ర, సాంకేతిక రంగాలపై అవగాహణ అవసరమని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ శివరాత్రి యాదగిరి అన్నారు. మాజీ ఎయిర్‌ఫోర్స్ విభాగం రిటైర్డ్ అధికారి రవిరాజుతో కలిసి ఆయన గాజులరామారం దేవేందర్‌నగర్‌లోని శ్రీ గౌతమి పాఠశాలలో సోమవారం విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన శ్రీ గౌతమి సైన్స్‌ఫెయిర్ 2024 కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈసందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంతరిక్షంలోకి రాకెట్లను పంపిస్తున్న భారతదేశం స్వయంప్రతిపత్తితో ప్రపంచంలోనే అగ్రగామిగా మారేదిశగా అడుగులు వేస్తుందన్నారు. విద్యార్థులు రూపొందించిన రిమోట్‌సెన్సింగ్ వాహనాల నిర్వాహణను చూసి ఆయన అబ్బురపోయారు. భవిషత్‌లో మరిన్ని విజయాలదిశగా శ్రీ గౌతమి పాఠశాల విద్యార్థులు తమసత్తాచాటాలని సూచించారు. పాఠశాల నిర్వాహకులు రవిరాజు మాట్లాడుతూ ప్రతివిద్యార్థిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో పంచశీల శ్రీనివాస్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 15 నుంచి17 వరకు హైలైఫ్ ఎగ్జిబిషన్

హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 15,16,17 తేదీల్లో హెచ్ఐసిసి నోవాటెల్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు సోమవారం బంజారాహిల్స్‌లో నిర్వహించిన ఈకార్యక్రమంలో సినీనటులు అషురెడ్డి, ప్రీతి కుమారి, ప్రియాంక చౌదరి తదితరుల హాజరై ఎగ్జిబిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనలో స్ప్రింగ్ సమ్మర్ స్పెషల్‌ని ప్రదర్శిస్తుందన్నారు. బ్రైటర్ హ్యూస్, లైఫ్‌స్టైల్‌వేర్, బ్రైడల్ వేర్, డిజైనర్ వేర్ వంటి యాక్సెరీలు, అభరణాలు ప్రదర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఛత్రపతి విగ్రహా ఏర్పాటుకు సహకరిస్తా

### కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



కౌన్సిలర్ క్రిష్ణతో దుండిగల్ వాసులు

దుండిగల్, మార్చి 4 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్‌కు చెందిన పలువురు నాయకులు సోమవారం బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని వినతి పత్రం ద్వారా ఆయన్ని కోరారు. స్పందించిన క్రిష్ణ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం నాకల అన్నారు. కమిటి ముందుకు రావడం..నాకల సాకారం అవుతున్నందుకు సంతోషంగా ఉందని విగ్రహ ఏర్పాటులో భాగస్వామిని అవుతానని పేర్కొన్నారు.

**వైభవంగా మహాపడిపూజ..** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి నాగులూర్‌లో సోమవారం గురుస్వామి భిక్షపతి ఆధ్వర్యంలో శివస్వాముల 14వ వార్షికోత్సవం, లక్షబిల్వార్చన, శివ ధీపారాధన వేడుకలు అంగరంగా వైభవంగా జరిగాయి. ఈవేడుకల్లో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాదేవుని ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని అభిలషించారు. కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ బాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నల్తూరి క్రిష్ణ, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, నాయకులు శ్రీనివాస్, విష్ణు, బండారి మహేష్, భాను, రవి, శ్రీశైలం కమిటి సభ్యులు భానుగౌడ్, విజయ్‌సాయి, శ్రీకాంత్, రాజ్‌కుమార్, నాగరాజుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్న శివాజీ యూత్‌సభ్యులు

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**కోట్‌పల్లి, మార్చి 4, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు మాజీ ఉప సర్పంచు సంగయ్యస్వామిసహకారంతో చందనగిరి సేవాదళ్ శివాజీ యూత్ అందరు కలిసి పాఠశాలలో ఉన్న విద్యార్థుల అందరికిసూమారు 350, ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు, పంపిణీ చేశారు. ఇలాంటి సేవాలు చేయడం చాలా సంతోషకరంగా ఉందని చందనగిరి సేవా దళ్ బజరంగ్ దళ్ సభ్యులకు మైనార్టీ యూత్ సభ్యులకు గ్రామస్థులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచు జ్ఞానేశ్వర్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ అమర్నథ్‌పంతులు, మాజీ ఎంపీటీసీ సమ్మయ్య,మత్స్యశాఖ అధ్యక్షులు రావిరాల అనంద్, ఉపాధ్యాయులు శ్రీధర్, సంతోష్, శ్రీనివాస్, గందె విజయనంద్, శివకుమార్, గ్రామస్థులు కిరణ్ కావలి అనంతయ్య,సిరాజ్, రాజశేకర్‌గౌడ్, అయూబ్ పాల్గోన్నారు,

## ధరణి దరఖాస్తులను పరిశీలించిన అధికారులు



దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఆజంఅలీ బృందం

**కేశంపేట, మార్చి 4, ప్రభాతవార్త;** ధరణిలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి లబ్ధిదారులు పెట్టుకున్న దరఖాస్తులను తహసీల్దార్ ఆజంఅలీ బృందం ఆధ్వర్యంలో పరిశీలించారు. సోమవారం మండలపరిధిలోని నాలుగు గ్రామాలలో అర్జీదారుల దరఖాస్తులను స్వీకరించారు. కొత్తపేటలో 17, చింతకుంటపల్లిలో 18 ఎక్లాస్కాన్‌పేటలో 11 సంతాపూర్‌లో 29 దరఖాస్తులు వచ్చాయని వీటిని త్వరితగతిన పరిశీలించి సమస్యలను పరిష్కరించి రైతులకు తగున్యాయం జరిగే విధంగా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీప్యూటీ తహసిల్దార్ గీత.ఆర్ఐ నివేదిత, కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ జగన్‌రెడ్డి నరేష్ యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ పార్టీకి జననేత జటావత్ రాజు నాయక్ రాం..రాం..

### కాంగ్రెస్ శ్రేణుల్లో ఫుల్ జోష్.. కాంగ్రెస్ పార్టీలో పూర్వవైభవం



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేసిన సిడితండా తాజా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్

**నందిగామ, మార్చి 4, ప్రభాతవార్త** నందిగామ మండలపరిధిలోని బిఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్ తగిలింది.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ముందస్తు అలర్ట్ అయ్యిందనిపిస్తుంది. టిఆర్ఎస్ పార్టీకి గట్టి బలమున్న చాలిగుట్ట తండా గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ షాదనగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ట్రబుల్ షూటర్స్ మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్‌రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు మామిడి శ్యాంసుందర్‌రెడ్డి ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం శివశంకర్ గౌడ్‌ల సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో తండాలలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చినట్లు అయింది. తాజా మాజీ సర్పంచ్ రాజు నాయ క్‌తోపాటు ధన్సింగ్ తండా ఏఎంసి మాజీ డైరెక్టర్ విస్తావత్ గోపాల్ నాయక్ జటావత్ ఆనంద్ జటావత్ రవినాయక్ రాతలావత్ బిచ్చు నాయక్, పాతలావత్ కిషన్ నాయక్, మాజీవార్డు మెంబర్ శ్రీను నాయక్, రాంజీ హర్యనాయక్ జటావత్ నరేష్ ఈటా వసురాం లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## భక్తి భావన కలిగి ఉండాలి



పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గురుస్వామి కమ్మరి భూపాలచారి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 04,(ప్రభాతవార్త):** సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావన కలిగి ఉండాలని గురుస్వామి కమ్మరి భూపాలచారి అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామ సమీపంలో గల ఆకారం శ్రీనివాస్ పౌల్ట్రీఫామ్‌లో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలచారి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో యాదయ్య, వెంకట్‌రాములు, నర్సింహులు, రామకృష్ణ, వీరేందర్, సాయి, అంజి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ల పందాల బెట్టింగ్‌పై ఎస్వోటి పోలీసుల దాడి

## 12 మంది అరెస్ట్, నగదు, సెల్‌ఫోన్లు, కార్లు స్వాధీనం

**మొయినాబాద్, మార్చి 4, ప్రభాతవార్త** పేటకాలకు కోళ్ల పందెలకు గంజాయిలకు, అసాంఘిక కార్యకలాపాలకు మెయినాబాద్ అడ్డగా మారింది. మండలంలోని ఏదో ఒక గ్రామంలోని పామోదుల్లో ఇష్టానుసారంగా పేకాటలకు గంజాయి స్మగ్లర్లు కోళ్లపందెలు రకరకాలైన టువంటి కార్యకలాపాలతో పట్టుబడుతూనే ఉన్నారు. సోమవారం మండలంలోని సురంగల్ గ్రామంలోని రెవన్యూలో గల బిజీ ఫామ్ హౌస్ ఎదురుగా కృష్ణారెడ్డి మాన్సో గార్డెన్ ఫామ్‌హౌస్‌లో కొంత మంది నగరానికి వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కలిసి కోళ్లపం దాలు నిర్వహిస్తున్నారని విశ్వసనీయ వర్గాల పక్క సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు సంఘటనా స్థలంపై దాడి చేయగా అక్కడ కొంతమంది కోళ్ల పందాలు నిర్వహిస్తూ బెట్టింగ్లు వేస్తున్నారని రైడ్ చేసి 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కోళ్ల పందాల నిర్వాహకుడు ఆంధ్రకు చెందినటువంటి శ్రీనివాస్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెంటనే అక్కడ వారి వద్ద నుంచి 1,01470 నగదునురెండు కోడిపుంజులను మూడు పందెం కోళ్లను 34 సెల్‌ఫోన్లను మూడు కార్లను స్వాధీనం చేసుకుని కోళ్ల పందాల్లో పాల్గొంటువంటి వ్యక్తులు దేకని శ్రీనివాస్ యార్లగడ్డ శ్రీచరణ్ వసంత నాయక్ అంజిమధు మాధవరావు నరేంద్ర శివ సాయి ప్రసాద్ హరీష్ హనుమంతు వివేకనందలను ఎస్వోటి పోలీసులు స్థానిక మొయినాబాద్ మండల పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగింది. వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు.



పోలీసుల ఆధీనంలో పేకాటరాయుళ్ళ



ఎంఆర్‌వోకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## తోల్కట్టలో ప్రభుత్వ భూములను కాపాడండి

### ఎంఆర్‌వోకు గ్రామస్తుల వినతి పత్రం

**మొయినాబాద్, మార్చి 4, ప్రభాతవార్త** మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 85,107హలో గల ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ గ్రామస్తులు నాయకులు మొయినాబాద్ మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి 1954 నుంచి 2023 వరకు అది ప్రభుత్వ భూమి మీద ఉందని కానీ కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూమిని ఇప్పుడు పట్టాగా మార్చి ప్రస్తుతం ట్రస్టుల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెలరేగిపోతున్నారు. ప్రభుత్వ భూమిని నిరుపేదలకు లావణిపట్టగా వ్యవసాయం చేసుకోవడానికి అప్పటి ప్రభుత్వాలు ఇచ్చాయని అట్టి రైతులను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుమ్మకై రైతులను బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి వారికి ఎంతో కొంత నగదును ముట్టజెప్పి వినకుంటే బెదిరింపులకు దిగి భూములను వారి నుంచి లాక్కొని పట్టాభూములుగా మార్చి బడాబడా రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారని వారు ఎంఆర్‌వోకు గోడు వినిపించారు. ప్రభుత్వ భూములను పట్టాగా ఎలా మార్చారని దీనిపై పూర్తి దర్యాప్తు చేసి తిరిగి మా భూములను మాకు ఇప్పించాలని తహసీల్దార్ గౌతం కుమార్‌ను కోరారు. భూమిని పూర్తిగా సర్వేచేసి వివరాలు సేకరించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వారికి హామీ ఇచ్చారు.

## రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**కొత్తూర్, మార్చి 4, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలంలోని తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి జారీ పడడంతో మృతి చెందాడు. ఈ సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఉదయం 7:50 ప్రాంతంలో రైలుబండిలో నుంచి గుర్తుతెలియని వ్యక్తి జారిపడి బలమైన గాయాలతో తిమ్మాపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో టీఎంటీ గోదాం సమీపంలో చనిపోయినాడు. తిమ్మాపూర్ స్టేషన్ మాస్టర్ విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ జి.శ్రీనివాస్ షాద్‌నగర్ రైల్వే పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు గ్రే కలర్ పాయింట్ గ్రీన్ కలర్ షర్ట్, మెరూన్ కలర్ టీ షర్ట్ కుడి చేతికి రాయి కడెం ధరించి ఉన్నాడు. ఈ రకమైన ఆనవాళ్లు గల వ్యక్తి గురించి ఎవరికైన ఏ విధమైన సమాచారం తెలిసిన వెంటనే 9441407039, 9848090426లకు సంప్రదించి వివరాలు తెలియపర్చాలని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచనట్లు తెలిపారు.

## పెంజర్లలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

### హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థరెడ్డి



ప్రత్యేక పూజలు చేస్తున్న నాయకులు

**కొత్తూర్, మార్చి 4, ప్రభాతవార్త :** కొత్తూర్ మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో గ్రామ దేవత రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. మధ్యాహ్నం మహిళలు పట్టు వస్త్రాలు ధరించి బోనం కుండలను అలంకరించి అందరూ కలిసి ఒక్కసారిగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువతీయువకుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈకార్యక్రమంలో మంద కుమార్, మంద శ్రీను, శ్రీకాంత్‌రెడ్డి, పోచమ్మ, కృష్ణ, బి.రమేష్, బాల్‌రాజ్, కుమార్, మల్లేష్ తదితరులు ఉన్నారు

## ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా సైదులు బాధ్యతల స్వీకరణ

**ఘట్‌కేసర్, మార్చి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.సైదులు బాధ్యతలు స్వీకరించారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలువురు ఇన్‌స్పెక్టర్లను సీపీ తరుణ్‌జోషి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు పోలీస్ కమీషనరేట్‌లో వెయిటింగ్‌లో ఉన్న ఎస్.సైదులును ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేయగా ఆయన ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన ఎస్ఐలు, సిబ్బందితో సమావేశమై పీఎస్ నిర్వహణ, శాంతిభద్రతలపై చర్చించారు. ఇక్కడ నెలరోజుల పాటు సీఐగా విధులు నిర్వహించిన గోవర్ధనగిరిని హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మాసాబ్‌టాంక్ పీఎస్‌కు బదిలీ చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, మార్చి 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ అనుబంధ గ్రామం పోతరాజుగూడెంకు చెందిన సామలెట్టి పెద్ద నర్సమ్మ అనారోగ్యంతో చనిపోగా శ్రీనివాస్ ఆర్థికసాయం అందజేశారు. ఎదులాబాద్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కానుగంటి శ్రీనివాస్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయాన్ని అందజేశారు. పేదలను ఆదుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఎదులాబాద్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అల్లం శంకర్ తదితరులు ఉన్నారు.

## మైసిగండిలో బ్రహ్మోత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

**కడ్తాల్, మార్చి 04 ప్రభాతవార్త :** మండలంలోని మైసిగండలో కొలువుదీరిన కాశీవిశ్వనాథస్వామి ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తామవుతుంది. ప్రతి ఏటా మహాశివరాత్రి పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నెల 7వ తేదీ గురువారం ఉత్సవాలు ప్రారంభమై 9వ తేదీ శనివారం ముగియనున్నాయి. ఉత్సవాలను తిలకించేందుకు రంగారెడ్డి జిల్లాతో పాటు, సమీప జిల్లాల నుంచి భక్తులు తరలిరానున్నారు.

ఆలయ ట్రస్టు ఛైర్మన్ శిరోలి పంతునాయక్, ఈఓ స్నేహలత, ఆలయ మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడంతో పాటు, భక్తులకు తాగునీటి వసతి కల్పిస్తున్నాం. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో ప్రతిరోజు నవగ్రహ హోమం, గణపతి హోమం నిర్వహిస్తాం. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ధరణి సమస్యల పరిష్కారానికి కృషి : తహసీల్దార్



స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న తహసీల్దార్, డీటీ


**పెద్దేముల్, మార్చి 4, ప్రభాతవార్త:** దరణి సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని మండల తహసీల్దార్‌కిషన్ అన్నారు. ధరణి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సోమవారం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి, బండమీదిపల్లి గ్రామాలలో రైతుల పిర్యాదు మేరకురెవిన్యు అధికారులు పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా తహసిల్దార్ కిషన్ మాట్లాడుతూ వివిధ గ్రామాలలో ధరణిసమస్యల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ధరణీ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసంరాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అందుకు దరణీలో సమస్యలు ఉన్న రైతులు తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. రైతుల భూములకుసంబందించి ధరణి స్పెషల్ డ్రైవ్ ఈ నెల 9 వరకు కొనసాగుతుందని అన్నారు. ముటేషన్లు, సక్సెషన్లు, కోర్టు కేసు ఇంటిమేషన్ తదితర సమస్యలకు పరిష్కారం చూపెందుకు కృషిచేస్తామని అన్నారు. ఇంకేమైన సమస్యలు ఉంటే తహసిల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేసుకొవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ మహేష్, ఆర్ఐ రాజురెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబీకులు ఉన్నా..

## మరొకరి పేర విరాసత్

### ఆన్‌లైన్ అండతో భూమి మాయం చేసిన వైనం

### బాధితుడు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోని అధికారులు



Government of Telangana

Statement of Encumbrance on Property (EC)

Transation Status Survey Number 16/26అ/2 : Survey no / Sub-division is marked as Assigned Lands

Statement of Encumbrance on Agricultural land with Survey number 16/26అ/2 in village of Chegireddi Ghanpur Manda[l] Jilled Chowdergudem District Rangareddy

| S. No. | Description of property (Survey number, Extent, PPB number) | Transaction date | Name of parties Executants (Ex)/ Claimant (CL) | Nature of Deed/ Transaction ID/ Original Survey No/ Original Extent/ Transacted extent/ Market Value | Tahsildar of[fice] Documen[t] Number/ye[ar] |
|---|---|---|---|---|---|
| 1 | Pattadar Name : [illegible] Khata No : 60533 Survey No : 16/26అ/2 Extent (Ac. Gts) : 0.0500 Passbook No : | | [illegible] (Deceased Pattadar) [illegible] (THIMMAGALLA GAYATHRI) | Succession completed With transaction No. : 2300532643 Original survey No - 16/26అ Original Extent (Ac. Gts) - 0.1000 Transacted Extent (Ac. Gts) - 0.1000 | Tahsildar & Jt. Registrar Offic[e] Name – Jilled Chowdergude[m] |

విరాసత్ చేసినట్లు కనిపిస్తున్న ఈసి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 04,(ప్రభాతవార్త):** తమ సేరుమీద ఉన్న ప్రభుత్వ, ఇనామ్ భూములు కేవలం వారి కుటుంబ సభ్యులకు మాత్రమే వర్తింపజుయాలని ప్రభుత్వ అదేశాలు ఉన్నాయి. కాని కొంత మంది అధికారులు తమ స్వాలాబాల కోసం కుటింబీకులు ఉన్నప్పటికి మరోకరి పేరుమీద దర్జాగ విరాసత్ చేశారు. విరాసత్ చేసే భూములకు వారం రోజులు గడువు తీసుకుని పూర్తి వివరాలు సేకరించి సంబందిత వ్యక్తులు నిజమైన వారసులేననిర్ధారించుకుని పట్టాలు చేస్తారు. కాని జిల్లెడు చౌదరిగూడ మండలంలో అవేవి పట్టకుంట మరోకరి పేర భూమి విరాసత్ చేయడం పలు అనుమానాలను తావిస్తుంది, వివరాల్లోకి వెలితే మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన గడ్డ వెంకటయ్య తండ్రి నర్సయ్యకు సర్వే నెంబర్ 222/3, 0/20 గుంటల సీలింగ్ పట్టా భూమి, 16/26/2 సర్వేనెంబర్‌లో 0/10గుంటల అస్సైండ్ పట్టా భూమి ఉంది. అయితే గత కొన్ని రోజులుగా రైతు బందు డబ్బులు రాలేదు. దీంతో రైతు భూవి వివరాలను ఆన్‌లైన్‌లో చెక్ చేసుకున్నాడు. దీంతో తన బూమి వేరే వారి పేరుపై ఉన్నట్లు తెలుసుకున్నాడు. ఈ భూమికి సంబందించిన ఈసి తీసుకుని చూడగ అదే గ్రామానికి చెందిన తిమ్మగళ్ల గాయత్రి, హొన్మగళ్ల మమతల పేరిట విరాసత్ అయినట్లు కపిపించింది. ఈ భూమికి సంబంధించిన వివరాలు తమకు ఇవ్వాలని తహసీల్దారు కార్యాలయంలో ఆర్జి పెట్టుకుంటే ఎవ్వరు పట్టించుకోవడం లేదని భాదితుడు తెలిపారు. ఇప్పటికైన సంబంధిత ఉన్నాతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నాడు. ఈ విషయమై తహాసీల్దారు జగదీశ్వర్‌ను వివరణ కోరేందుకు పోన్ చేయగా పోన్ ఎత్తలేదు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**బషీరాబాద్, మార్చి 04,(ప్రభాతవార్త):**

**బషీరాబాద్, మార్చి 04,(ప్రభాతవార్త):**

చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన బషీరాబాద్ మండలంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల ప్రకారం.. మండలపరిధిలోని కాశీపూర్ గ్రామానికి చెందిన జోగి దత్తు శనివారం కొబ్బరి కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కాలుజారి కింద పడడంతో గాయాలయ్యాయి. అక్కడే ఉన్న స్థానికులు గమనించి తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్సకోసం యువకుడిని హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి తల్లి ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు బషీరాబాద్ ఎస్ఐ రమేష్‌కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ కావేరి

## అవుశాపూర్‌లో జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు మరమ్మత్తు పనుల పరిశీలన

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 4, ప్రభాత వార్త:** మండలంలోని అవుశాపూర్‌లో వరంగల్ జాతీయ రహదారి సర్వీస్‌రోడ్డు మరమ్మత్తు పనులను సోమవారం మాజీ సర్పంచ్ ఏనుగు కావేరిమశ్చేందర్ రెడ్డి పరిశీలించారు. సర్వీస్ రోడ్డులో ప్రమాదాలు జరుగకుండా అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన అధికార యంత్రాంగం రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు. సర్వీస్ రోడ్డులో గల చెట్లను కత్తిరించడం, రోడ్డు గుంతలు పడిన చోట మరమ్మత్తు వంటి పనులు చేయగా మాజీ సర్పంచ్ రోడ్డు పనులను పరిశీలించారు. వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా పనులు చేపట్టాలని అధికారులకు మాజీ సర్పంచ్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌తో పాటు బీజేపీ నాయకులు వై. మశ్చేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## 20ఏళ్ళ తర్వాత కలుసుకున్న బాల్య మిత్రులు



పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన నాటి విద్యార్థులు

**ఆమనగల్లు, మార్చి04, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో 20ఏళ్ళ క్రితం కలిసి చదువుకున్న బాల్యమిత్రులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహించి కలుసుకున్నారు. ప్రైవేట్ ఫంక్షన్ హాలులో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా 2003-04 నాటి పదవతరగతి విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చి రోజంతా ఉల్లాసంగా గడిపారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని సంబురపడ్డారు. కార్యక్రమంలో ఎర్రవోలు శ్రీనివాస్, శెట్టిమళ్ళ చెన్నకేశవులు, దుడ్డు కృష్ణయాదవ్, గజ్జ నరేందర్‌గౌడ్, ఆకుల కిరణ్, బొడ్డుపల్లి శివ, సురేష్‌గౌడ్, ఎర్రవోలు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి




ప్రజాపాలన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్‌చంద్రారెడ్డి

**కీసర, మార్చి4, ప్రభాతవార్తః** నాగారం మున్సిపాలిటీ ప్రజలు ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.సోమవారం నాగారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజాపాలన ధరఖాస్తు చేసుకున్న వారు ఏదైనా తప్పిదం వల్ల కరెంటు బిల్లు యుఎస్‌సి నెంబరు,గ్యాస్ బిల్లు నెంబరు ఇంకా ఏదైనా తప్పులు ఉంటే నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్,మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చేవిధంగా పాలన చేస్తున్నాం...

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### 6న ప్రజా దీవెన సభను విజయవంతం చేయాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, మార్చి 4, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేర్చుతున్నామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజలు మెచ్చే విధంగా పాలన చేస్తున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ పాలనను ఎండగడుతూ కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన న్యాయ యాత్రకు సంఘీభావంగా పాలమూరు పార్లమెంట్ పరిధిలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఈనెల 6న ముగిస్తుంది. ఈ సందర్భంగా పాలమూరు పట్టణ కేంద్రంలో ముగింపు ప్రజా దీవెన సభను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారని ఆయన మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను భారీ స్థాయిలో విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు, పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. గత పదేళ్లలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాల నతో ప్రజలు విసిగిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలబడిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందని, అదేవిధంగా మరో రెండు పథకాలను సహితం గత వారం అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నిరవేరుస్తామని, అందులోభాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని ఆయన అన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజాదీవెన సభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కార్మిక నాయకుడు రఘు, మరో సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, చెన్నయ్య, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యం

**శిలా ఫలకాలు వేసి అభివృద్ధిని మరిచింది**
**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి**

**మేడ్చల్, మార్చి 4. ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆ పార్టీ నాయకులు శిలాపలకాలు వేసి అభివృద్ది చేయకుండా మభ్యపెట్టి మోసం చేనందుకే ప్రజలు ఆ పార్టీని ఇంటికి పంపించారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి అన్నాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధి, కండ్లకోయ శివారులోని ఐటీ పార్కు స్థలాన్ని సోమవారం కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కండ్లకోయలో ఐటీ పార్కు ఏర్పాటుకు శిలాపలకం వేసి ఒక్క పైస నిధులు కూడ మంజూరి చేయలేదని ఆరోపించాడు. శిలాపలుకలు వేసి అభివృద్దిని మరిచిన బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ది చెప్పి ఇంటికి పంపించారని అన్నాడు. ఐటీ పార్కు కోసం శంఖుస్థాపన చేసి రెండు సంవత్సరాలు గడిచినా ఇక్కడ ఎలాంటి పనులు ప్రారంభం కాలేదని, మేడ్చల్ నియోజకవర్గ ప్రజలపై ఉన్న మమకారంతో, మొన్నటి వరకు మల్కాజ్‌గిరి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి ఐటీ పార్కు నిర్మాణ పనులను ఈ నెల 9న ప్రారంభించనున్నారని తెలిపాడు. ఐటీ పార్కు ఏర్పాటుతో నియోజకవర్గ యువతకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రజలకు ఉపాధి అవకాశాలు వస్తాయని చెప్పారు.

ఈ కార్యక్రమానికి అందరము మద్దతు పలికి ముందుకు సాగిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సధీర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, బండి రమేష్, భూపతిరెడ్డి, సత్యం శ్రీగంధం, కొలను హన్మంత్‌రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సి పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్ ముదిరాజ్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



కండ్లకోయలోని ఐటీ పార్కు స్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



పూజలు చేస్తున్న స్వాములు

## ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ

**షాబాద్, మార్చి 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ గ్రామంలో శంకరయ్య స్వామి ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లంగ మహాపడిపూజ కన్నుల పండువగా సోమవారం జరిగింది. శివస్వాములు పాడిన పాటలు మంత్రముగ్దుల్ని చేసింది. అనంతరం శివస్వాములు ఇరుముడి కట్టుకుని శ్రీశైలం బయలుదేరారు. ఈపూజా కార్యక్రమంలో స్వాములు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి



మాజీ మంత్రి కేటీఆర్‌తో శ్రీనివాస్‌గౌడ్

**షాబాద్, మార్చి 4, ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరా లని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో జిల్లా సర్పం చుల సంఘం మాజీ ఉపాధ్య క్షులు శ్రీనివాస్‌గౌడ్ కేటీఆర్‌ను కలిశారు. పార్టీలో కష్టపడిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరినట్లు తెలిపారు.

## పాడిరైతులకు చాప్‌కటర్స్ వాడుకోవడానికి అనుమతి ఇవ్వండి



మాట్లాడుతున్న కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు యాదవరెడ్డి

**షాబాద్, మార్చి 4, ప్రభాతవార్త :** మండలంలోని పాడిరైతులకు పొలాల వద్ద చాప్‌కటర్స్‌లను వాడుకోవడానికి విద్యుత్ అధికారులు అనుమతి ఇవ్వాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు దండు యాదవరెడ్డి అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో సోమవారం రైతువేధికలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పాడిరైతులు పశువులకు మేత కోసం చాప్‌కట్టర్‌లను వాడుతున్న రైతులపై విద్యుత్ శాఖ అధికారులు వారిపై పెనాల్టీ వసూలు చేస్తున్నారు. చాప్‌కటర్‌ల కోసం పాడిరైతులు డీడీలు చెల్లిస్తాము మాకు వాడుకోవడానికి అనుమతి ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, రైతులు వెంకట్‌రెడ్డి, చంద్రయ్యగౌడ్, మల్లయ్య, చంద్రబాబు, గౌతమ్ తదితరులు ఉన్నారు.

## మూడుచింతలపల్లిలో ఉచిత మెగా ఆరోగ్యశిబిరం



ఉచిత మెగా ఆరోగ్యశిబిరంలో పాల్గొన్న డాక్టరు, రోగులు

**శామీర్‌పేట, మార్చి 4, ప్రభాతవార్త** మూడుచింతలపల్లిలో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్యశిబిరం జరిగింది. సోమవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారు ఉచిత ఆరోగ్యశిబిరాన్ని నిర్వహించి రోగులకు వైద్య పరీక్షలు చేశారు. బిపి,షుగర్, కంటి పరీక్షలు, చెవి,ముక్కు, గొంతు, థైయిరాయిడ్, వరి భీజం, గడ్డలు,కంతులు, గర్భసంచి తదితర ఆరోగ్య సమస్యలను, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, పలు రకాల ఆరోగ్యపర సమస్యలను తీర్చటానికి ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు పరీక్షలు చేసి ఉచితంగ మందులు పంపిణీ చేశారు. ఈ శిభిరంలో 132మందికి వివిధ రకాల పరీక్షలు చేయటం జరిగిందన్నారు. రోగులలో 36మందికి వివిధ రకాల ఆపరేషన్ల కోసం రెఫర్ చేయటం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ శిబిరంలో డాక్టర్లు దేవిక, జాహ్నవి, కుషులు, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## జన్వాడ క్రైస్తవ బాధితులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

**చేవెళ్ల,మార్చి 4 ప్రభాతవార్త :** జన్వాడ క్రైస్తవ సోదరులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని టిడిఎస్.మని అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల పార్లమెంట్ ఆల్ ఇండియా క్రైస్తవ ఫెలోషిఫ్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు దానియేల్ ఆదేశానుసారం బిషఫ్ యేసుదాసు ఆధ్యక్షతన చేవెళ్లలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రైస్తవ సోదరుల పై, చర్చీలపై మతోన్మాదులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.క్రైస్తవుల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న క్రైస్తవ సోదరులు

## వడ్డెరలను బీసీ నుంచి ఎస్‌టీలో కలపాలి

ఘట్‌కేసర్, మార్చి 4, ప్రభాతవార్త: అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి అనుగుణంగా వడ్డెరలను బీసీ నుంచి ఎస్‌టీలో కలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని వడ్డెర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేరంగుల బాల్‌రాజ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 151వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా పీబీఐ సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాల్‌రాజ్‌తో పాటు నాయ కులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్ అందించిన సేవలను ఆయన కొనియాడారు. అన ంతరం భారత రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేసి పుస్తకాలను ప్రదర్శిం చారు. ఈకార్యక్రమంలో అ ంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాను, నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల అంజనేయులు, విజయ్‌కుమార్, ముత్యాలు, వెంకటేశ్, రమేశ్, శ్రీనివాస్, నర్సి ంగ్‌రావు, అశోక్‌గౌడ్, రాజేశ్‌కుమార్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదమహిళకు సన్‌రైజ్ ట్రస్ట్ ఆర్థికసాయం




బాధితురాలి భర్తకు చెక్కు అందజేస్తున్న సన్‌రైజ్ ట్రస్ట్ సభ్యులు

**ఘట్‌కేసర్, మార్చి 4, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడమే తమ లక్ష్యమని సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని ఆసంస్థ అధ్యక్షులు వై.సుందర్‌రావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా మక్త అనంతారం గ్రామానికి చెందిన టైలర్ డొంకెన రాజుగౌడ్ భార్య కవిత గత కొన్ని రోజులుగా గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఈమేరకు ఆమె భర్తకు రూ.10,000ల చెక్కును ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స చేయించుకునేందుకు బాధపడుతుండటంతో ట్రస్ట్ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎం.శ్రీకాంత్, సభ్యులు సోమయ్య, ఎం.దేవేందర్, డి.ఐలయ్య, జి.బంగారుబాబు, ఎం.సాంబశివరావు, ఎం.మల్లికార్జునరావు, టి.కృష్ణ, బి.మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న లారీ వ్యక్తికి తీవ్రగాయాలు

**ధారూర్, మార్చి 4, ప్రభాతవార్త** బైకును లారీ ఢీకొన్న ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం ధారూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. యాలాల్ మండలం సంగం ఖుర్ద గ్రామానికి చెందిన నల్ల చంద్రప్ప వికారాబాద్‌కు వెళ్తుండగా ధారూర్ కూరగాయాల మార్కెట్ వద్ద యూటర్న్ చేస్తుండగా వెనక నుంచి అతివేగంగా లారీ అతని బైక్‌ను ఢీకొట్టింది. చంద్రప్ప తలకు బలమైన గాయం కావడంతో అతనిని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వ్యక్తి మృతి- ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**తలకొండపల్లి, మార్చి 4, ప్రభాతవార్త** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన రాగుల కృష్ణయ్య (70) సోమవారం మృతి చెందాడు.గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన కృష్ణయ్య సోమవారం తన ఇంట్లో మృతి చెందాడు. రాగుల కృష్ణయ్య మృతి చెందిన విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పలట్రస్ట్ చైర్మన్ జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా అందించిన 3000 రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుని కుమారుడు రాగుల రవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నరేష్ రాజ్, బిఆర్ఎస్‌నాయకులు దరువుల శంకర్, తిరుమణి ఈశ్వర్‌గౌడ్ మార్చి మల్లయ్య దరువుల రమేష్ దరువుల పాండు అక్కల అంజయ్య శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులు ఆదేశించిన ప్రకాష్‌గౌడ్



**శంషాబాద్, మార్చి 4, ప్రభాతవార్త** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డులో నెలకొన్న అండర్‌గ్రౌడ్ డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నాల్గవ వార్డుకౌన్సిలర్ మహమ్మద్ జహంగీర్ ఖాన్ ప్రతినిధ్యం వహిస్తున్న ఏకేటౌన్షిప్, గ్రీన్ రెవెన్యూ నార్త్ గెట్. గోల్డెన్ టైన్షిప్ ఏవన్ టౌన్షిప్ కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్ జాంగీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించి న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సోమవారం ఆయా కాలనీలలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఆయనతోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మమహేందర్‌రెడ్డి వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్ మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు తదితరులు ఉన్నారు.



ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీస్‌లు

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**బొంరాస్‌పేట్,మార్చి4,ప్రభాతవార్త :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆదివారం రాత్రి పట్టుకోవడం జరిగిందని బొంరాస్‌పేట్ ఎస్ఐ రహూఫ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి 10గంటల సమయంలో బొంరాస్‌పేట్ గ్రామశివారులో గల ఇటుక భట్టిల దగ్గర ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మద్దిమడుగు తాండకు చెందిన వ్యక్తి కేతావత్ రాములు నంబర్ టీఎస్ 06 ఈఎఫ్ 5463 నంబర్ గల ట్రాక్టర్‌ను పట్టుకోవడం జరిగిందన్నారు.ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకోని బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని ట్రాక్టర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రహూఫ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలేపల్లి రేణుక ఎల్లమ్మ హుండీ లెక్కింపు



హుండీ లెక్కింపు చేస్తున్న సిబ్బంది

**బొంరాస్‌పేట్,మార్చి4,ప్రభాతవార్త :** దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం హుండీ లెక్కింపు సోమవారం నిర్వహించడం జరిగింది.దేవాదాయ ధర్మదాయ శాఖ కొడంగల్ ఈఓ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేయడం జరిగింది.హుండీ లెక్కింపులో మొత్తం 4లక్షల 87వేల 6వందల 7రూపాయాలు ఆదాయం రావడం జరిగిందని గత సంవత్సరం కంటే 68వేల 8వందల 17 రూపాయాలు అధికంగా రావడం జరిగిందని వెండి 517 గ్రాములు రావడం జరిగింది.ఈ హుండీ లెక్కింపుఆలయ మేనేజర్ రాజేందర్‌రెడ్డి, కమిటీ చైర్మన్ జయరాములు,కమిటీ సభ్యులు,గ్రామపెద్దలు, యువత,పూజరులు, సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న జాతర ఉత్సవాలు



రావల్‌కోల్ గ్రామంలోని మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, మార్చి 4. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో మల్లన్న జాతర ఉత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణం, అగ్నిగుండాలు, ఒగ్గు కథలు నిర్వహించి, మహిళలు భోనాలతో ఊరేగింపు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఉత్సవంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు.వైస్ ఎంపిపి వెంకటేష్, మాజీ సర్పంచ్ మహేందర్, నాయకులు మామిండ్ల వెంకటేష్, శ్రీశైలం, సత్తిరెడ్డి, హరత్‌రెడ్డి, సుదర్శన్, రాజారాం, మల్లేష్ పాల్గొన్నారు.


## కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 4, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం ప్రజల నుంచి 98ధరఖాస్తులు అందినట్లు డిఆర్ఓ హరిప్రియ తెలిపారు. ఆమెతో పాటు లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ప్రజల నుంచి డిఆర్ఓ ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిశీలించి ఆయా శాఖల అధికారులు పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ హరిప్రియ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అల్వాల్‌లో అక్రమ వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలి**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని అల్వాల్ మండల పరిధిలోని కానాజిగూడ రెవెన్యూ (గ్రీన్‌ఫీల్డ్స్ కాలనీలో) సర్వేనెంబరు 374లోని ప్లాట్ నెంబర్ 366లో పిఎస్ గోవర్ధన్ అలియాస్ గోపాల్ అనే వ్యక్తి అక్రమంగ నీటి



ప్లాంట్ ను నిబంధనలకు విరుద్ధంగ నడుపుతున్నారని హరిత ఎన్‌క్లేవ్ కల్చరల్ అసోసిషియేషన్ ప్రతినిధులు కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో డిఆర్ఓ హరిప్రియకు ఫిర్యాదు చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వారు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగ వాటర్ ప్లాంట్స్ కొనసాగుతున్నట్లు వాటిని పరిశీలించి వెంటనే సీజ్ చేయాలని వారు ఫిర్యాదు చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వారు అక్రమ నీటి ప్లాంట్లపై ఫిర్యాద చేశారు.



ఇంగ్లీష్ డౌబ్ట్‌లెస్ పుస్తకాన్ని ఆవిష్కరించిన రచయిత యుఎస్ శర్మ,పాల్గొన్న రాష్ట్ర నాయకులు బిఎన్.రాంమోహన్

## ఇంగ్లీష్ నేర్చుకోవడానికి ఉచితంగా విద్యార్థులకు కోచింగ్ నిర్వాహణ

**శామీర్‌పేట, మార్చి 4, ప్రభాతవార్త**

స్వల్పకాలంలోనే ఇంగ్లీష్ నేర్చుకోవటానికి, చదవటానికి, మాట్లాడటానికి డౌబ్ట్‌లెస్ పుస్తకాన్ని రచయిత యుఎస్ శర్మ ఆవిష్కరించారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయం ప్రాంగణంలో పిల్లలు, విద్యార్థులు స్వల్ప కాలంలోనే ఇంగ్లీష్‌ను నేర్చుకోవటానికి చదవటానికి, మాట్లాడటానికి డౌబ్ట్‌లెస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అయితే పిల్లలకు, విద్యార్థులకు, యువతకు ఇంగ్లీష్ డౌబ్ట్‌లెస్ పుస్తకాన్ని 3 వాల్యూమ్స్‌లో రూపొందించి ఆవిష్కరించారు. డౌబ్ట్‌లెస్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్సు నిర్వాహణకు పుస్తకాన్ని 1,2,3 వాల్యుమ్స్ రూపొందించి యుఎస్ శర్మ ఆవిష్కరించారు. పిల్లలకు విద్యార్థులకు పాఠశాలల్లో ఇంగ్లీష్ నేర్చుకోవటానికి, చదవటానికి, మాట్లాడటానికి ఉచితంగ శిక్షణ కూడ ఇవ్వటం జరుగుతుందని అన్నారు. గ్రామానికి చెందిన కట్ట రాంరెడ్డికి ఆ బుక్‌ను అందజేశారు. స్వల్పకాలంలోనే ఇంగ్లీష్ నేర్చుకోవటానికి ఈ బుక్స్ ఉపయోగపడనున్నట్లు సద్వినియోగం చేసుకోవాలని యుఎస్ శర్మ సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దళిత సమాఖ్య అధ్యక్షులు బిఎన్ రాంమోహన్, గ్రంధాలయం అంజయ్యగౌడ్, పలువురు పాల్గొన్నారు.

## శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం



దరఖాస్తులు స్వీకరించిన ఎంపిడిఓ మమతాబాయి, పాల్గొన్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిటిసి ఎస్.ఇందిర, ఎఇ వైశంపాయి

**శామీర్‌పేట, మార్చి 4, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిడిఓ మమతాబాయిలు ప్రారంభించారు. సోమవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మండల సేవా కేంద్రంలో గృహజ్యోతి విద్యుత్ 200యూనిట్స్‌లోపు ఉచితం కోసం ధరఖాస్తులు చేసుకున్న వారు, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ కోసం ధరఖాస్తులు చేసుకున్న వారికి జీరో బిల్లులు రాకుంటే, అదే విధంగ గ్యాస్ లిండర్ రూ.500కు వర్తించకుంటే విద్యుత్ జీరో బిల్లు రాని వారు శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజాపాలన సేవా కేంద్రంలో ధరఖాస్తులు చేసుకోవాలని శామీర్‌పేట ఎంపిడిఓ మమతాబాయి సూచించారు. శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు విద్యుత్ గృహజ్యోతి 200యూనిట్లు లోపు, రూ.500 గృహలక్ష్మి సిలిండర్ పొందటానికి ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్నారాని వారు మండల కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఓ మమతాబాయి సూచించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారి నుంచి ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న పథకాలు అందని వారి నుంచి ధరఖాస్తులు ప్రజాపాలన మండల సేవా కేంద్రంలో వాటిని స్వీకరించటం జరుగుతుందని ఎంపిడిఓ మమతాబాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిడిఓ కార్యాలయంలో మండల సేవా కేంద్రంను ప్రారంభించామని, గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిటిసి ఎస్.ఇందిర, మండల ఎఇ వైశంపాయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబగూడలో భారతీయ కిసాన్ సంఘ్ జెండా ఆవిష్కరణ



బికెఎస్ సంఘ్ జెండాను ఆవిష్కరించిన బికెఎస్ నాయకులు,పాల్గొన్న రైతులు,తదితరులు

**శామీర్‌పేట, మార్చి 4, ప్రభాతవార్త**

బాబగూడ గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ (బికెఎస్) జెండాను బికెఎస్ నాయకులు ఆవిష్కరించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని బాబగూడ గ్రామంలో బికెఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ బికెఎస్ రాష్ట్ర కార్యదర్శి భౌరంపేట్ మల్లారెడ్డి మాట్లాడుతూ భారతీయ కిసాన్‌సంఘ్ ఉత్తర భారతదేశంలో ప్రభుత్వాలను శాసించే స్థాయిలో బికెఎస్ ఉందన్నారు. దక్షిణ భారతదేశంలోనూ బికెఎస్ గ్రామాల్లో విస్తరించటం జరుగుతుందన్నారు. రైతుకు ఏ కష్టం వచ్చినా బికెఎస్ ముందు ఉంటుందన్నారు. రైతులను కాపాడుకుంటుందని ఆయన అన్నారు. బికెఎస్‌ను మరింత బలోపేతం చేయటానికి రైతులంత కృషి చేయాల్సిన అవసరం ఉందని మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బికెఎస్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కౌకుట్ల సురేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పి.సుదర్శన్‌రెడ్డి, జిల్లా కోశాధికారి ఏ.వెంకట్‌రెడ్డి, సీనియర్ బికెఎస్ సభ్యులు ఎస్.ప్రభాకర్‌రెడ్డి, పలువురు జిల్లా, మండల బాధ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.